జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖిమ్మం
శనివారం 21 నవంబర్ 2026
పేజీలు : 8

ఏపీ నుంచి అక్రమంగా తరులుతున్న పశువుల పట్టివేత

రెండు వాహనాలలో 19 పశువులు.. ఆరుగురుపై కేసు నమోదు.



నేలకొండపల్లి, నవంబర్ 20 ప్రజా జ్యోతి:

ఏపీ నుంచి అక్రమంగా తరులుతున్న పశువుల ను స్థానిక పోలీసులు పట్టుకున్న ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీ లోని అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం నుంచి హైద్రాబాద్ కు అక్రమంగా పశువులను తరలిస్తున్నారు. స్థానిక పోలీసులు శుక్రవారం - మిగతా 7లో

రెచ్చిపోతున్న మట్టి మాఫియా..

అడ్డూ అదుపూ లేదా!



రెవెన్యూ అధికారుల అండదండలతోనే మట్టి మాఫియా చెలరేగుతున్నట్లు ఆరోపణలు.?

మమ్ములని ఎవరు ఆపలేరులే అన్న చందంగా మట్టి మాఫియా.?

స్పందించని మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులు

అసైన్డ్ భూములే లక్ష్యంగా అక్రమ మట్టి తవ్వకాలు

అన్ని తానై నడిపిస్తున్న కిందిస్థాయి ఓ రెవెన్యూ శాఖ అధికారి అంటూ ఆరోపణలు

తాహసిల్దార్ కు తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం కొనసాగిస్తున్నట్లు చర్చలు

ఆంధ్ర టిప్పర్ల సహాయంతోనే ఈ అక్రమ మట్టి తోలకాలు

మట్టి మాఫియాను అరికట్టడంలో మైనింగ్, రెవిన్యూ శాఖ పూర్తిగా విఫలం

ఇకనైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి అక్రమ మట్టి రవాణాను అరికట్టాలి

అక్రమ మట్టి దారులకు అండగా నిలుస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలి

కోరుతున్న చిరునోమల గ్రామస్తులు

8

ముగ్గురాళ్లపైనే బీటీ రోడ్డు



- వార్తలు వచ్చినా స్పందించని అధికారులు
- సబ్ కాంట్రాక్టర్లతో కుమ్మక్కయ్యారా
- నాసిరకం పనులకు అధికారుల అండదండలా.
- రూ.4 కోట్ల ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరేనా..!

ముదిగొండ నవంబర్ 20 (ప్రజా జ్యోతి)

ముగ్గురాళ్లతో బీటీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారంటూ వార్తలు ప్రచురించినా సంబంధిత అధికారుల్లో చలనం కనిపించడం లేదు. రోడ్డు నిర్మాణానికి పనికిరాని ముగ్గురాళ్ల మట్టిని తొలగించి నాణ్యమైన మెటీరియల్‌తో పనులు చేపట్టాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా అదే ముగ్గురాళ్లపై కంకర పోసి పనులు కొనసాగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం పలు - మిగతా 6లో

8 విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన నలుగురు వైద్యుల సస్పెన్షన్

జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్

ఇందిరమ్మ పాలనలో పేదల సొంతింటి కల సాకారం



కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

9

విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి





ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ వేముల స్రవంతి

ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన సదస్సు

బోనకల్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి): విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ వేముల స్రవంతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో శుక్రవారం బాల, బాలికల (విద్యార్థులు) కోసం వ్యక్తిగత పరిశుభ్రత యుక్తవయస్సులో కలిగే శారీరక, మానసిక మార్పులపై ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ జిడ్డి జోనతాన్ బాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ వేముల స్రవంతి, వడ్డెబోయిన కావ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ వేముల స్రవంతి మాట్లాడుతూ... యుక్తవయస్సు అనేది ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత ముఖ్యమైన దశ అని, ఈ దశలో బాలబాలికలలో అనేక శారీరక, మానసిక, హార్మోన్ల మార్పులు చోటుచేసుకుం టాయని వివరించారు. ఈ మార్పులను సహజంగా స్వీకరించాలని, ఎలాంటి అపోహలు, భయాలకు గురికాకూడదని సూచించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, ప్రతిరోజూ శుభ్రంగా ఉండటం, పరిశుభ్రమైన దుస్తులు ధరించడం, పోషకాహారం తీసుకోవడం, తగినంత నిద్రపోవడం, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలను వివరించారు. బాలికలకు ప్రత్యేకంగా రుతుక్రమ సమయంలో పాటించాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, శానిటరీ ప్యాడ్ల వినియోగం, వాటిని నిర్ణీత సమయంలో మార్చుకోవడం, ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వైద్యులను సంప్రదించడం గురించి వివరించారు. బాలురకు ప్రత్యేకంగా యుక్తవయస్సులో శారీరక మార్పులు, వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు, మానసిక ఆరోగ్యం, వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ ఆరోగ్య సమస్యలను సంకోచం లేకుండా తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో లేదా వైద్యులతో చర్చించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అంతోటి తిరుపతి రావు, అధ్యాపకులు ఎ.రాజేంద్ర కుమార్, పి.లక్ష్మీకాంతం, డి.పద్మావతి, యస్ .రాజేంద్ర, టి.యశోద, కె.శాంతిప్రియ, లైబ్రరీ యన్ ఏ.మోహన్, యు డి సి మదర్ సాహెబ్, బి.బుజ్జమ్మ, యాత్ర అరుణ విద్యార్థులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు ఇందిరమ్మ బీమా కొండంత అండ

మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత

మధిర ప్రజా జ్యోతి నిరుపేద,మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భద్రతకు పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని తీసుకొచ్చిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత పిలుపునిచ్చారు. శుక్రవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు వార్డులో పథకం నమోదు ప్రక్రియను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, మధిర నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పరితపించే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ, దార్శనికతతోనే ఈ బృహత్తర పథకం కార్యరూపం దాల్చిందని కొనియాడారు. ఇంట్లో దీపం వెలుగుతున్నంత సేపే సందడి ఉంటుందని, కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆ ఇంటికి కొండంత అండ అని తెలిపారు. ఆ పెద్దదిక్కుకు అనుకోని ఆపద వస్తే కుటుంబం రోడ్డున పడకూడదని, పిల్లల చదువులు ఆగకూడదన్న ఉన్నత ఆశయంతో భట్టి విక్రమార్క ఈ పథకానికి రూపకల్పన చేశారని ప్రశంసించారు.

ఒక్క పైసా భారం లేకుండానే జీవితకాల భద్రత

లబ్ధిదారులు ఒక్క రూపాయి కూడా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేకుండా, ఆ పూర్తి ఆర్థిక భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పిస్తోందని సుజాత స్పష్టం చేశారు. ప్రజలు కేవలం పది నిమిషాల సమయం కేటాయిస్తే కుటుంబానికి కొండంత భరోసా లభించే ఈ సువర్ణావకాశాన్ని ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. డిప్యూటీ



సీఎం ఆశయాలకు అనుగుణంగా మధిరలో 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న అర్హులందరూ పేర్లు నమోదు చేసుకోవాలని,ఏ ఒక్క కుటుంబం కూడా ఈ పథకానికి దూరం కాకూడదని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఉదయ్ కుమార్,కౌన్సిలర్లు యన్నం కోటేశ్వరావు, బానోతు రమణ నాయక్, శ్రీపాల శెట్టి వెంకటరావు, నగరికంటి రాజేశ్వరి, బోడపూడి రేవతి,బొల్లెద్దు విజయ్ కుమారి, షేక్ రసీదున్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు,జిల్లా నాయకులు మిరియాల వెంకటరమణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

70వ అండర్ 17 స్కూల్ గేమ్స్ మామునూరులో ఘనంగా ప్రారంభం.



ఎర్రుపాలెం ప్రజా మండలం జెడ్ పి హెచ్ ఎస్ పిడి ఆర్గనైజింగ్ సెక్రెటరీ మారాబత్తుల జమలయ్య కన్వీనర్ వెంకమ్మ ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కెటింగ్ చైర్మన్ బండారు నరసింహారావు అతిథులుగా సర్పంచ్ పెద్ద బాబు సాహెబ్ లక్ష్మీపురం సర్పంచ్ నాగిరెడ్డి రాజుల్దేవరపాడు సర్పంచ్ పాశం అనూష సుప్పకట్లపాలెం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో శారదా దేవి సిఐ మధు ఎస్సై రమేష్ ఎర్రుపాలెం మండల ఎంఈఓ మురళీమోహన్ మధిర మండల ఎంఈఓ శ్రీహరి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ చిన్ని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మండల పి ఆర్ టి యు అధ్యక్షుడు మదనమోహన్ రెడ్డి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అనుములు కోటేశ్వరరావు మండల యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి నండ్రు వెంకటేశ్వర్ రావు రాజుపాలెం సర్పంచి గోవర్ధన్ రెడ్డి శీలం శ్రీనివాస రెడ్డి ఆపీసీ చైర్మన్ జ్యోతి ఉప సర్పంచ్ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

నాగులవంచ గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కార్యక్రమం ప్రారంభించిన సర్పంచ్ నారగాని రాంబాయి



చింతకాని నవంబర్ 20 ప్రజాజ్యోతి : చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ నారగాని రాంబాయి. కార్యక్రమం అనంతరం సర్పంచ్ నారగాని రాంబాయి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్క కుటుంబ యజమాని తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని,తద్వారా ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్,వార్డు సభ్యురాలు అనగాని జానకి, గ్రామ పంచాయతీ కార్యదర్శి బుద్దె చిరంజీవి,దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావు,చిన్నమండవ, సీతంపేట,తిమ్మినేనిపాలెం, నేరడ,కోమట్లగూడెం గ్రామ పంచాయతీల కార్యదర్శులు రామారావు,శ్రీనివాసరావు, శశికళ,రాధారాణి,అర్జున్, గ్రామ పెద్దలు వంకాయలపాటి లచ్చయ్య,తోటకూరి వెంకట నరసయ్య,ఎల్లంపల్లి సతీష్,ఆలస్యం శ్రీనివాసరావు, ఉపాధి హామీ పథకం మేట్ గార్లపాటి కాంతారావు,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

బాల్య వివాహాలతో బాలల భవిష్యత్తుకు ముప్పు

బాల్య వివాహాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత: సర్పంచ్ చాపలమడుగు వీరబాబు

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి.. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



చింతకాని, నవంబర్ 20:(ప్రజాజ్యోతి) బాలల హక్కులను కాపాడటంతో పాటు వారికి సురక్షితమైన భవిష్యత్తును అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు అన్నారు.చైల్డ్ రైట్స్ వీక్‌లో భాగంగా చింతకాని మండలం తిరుమలాపురం గ్రామంలోని స్థానిక అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో బాలల హక్కులు,బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల చిన్నారులు చదువుకు దూరమవడమే కాకుండా శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. చిన్న వయసులోనే పెళ్లి బాధ్యతలు మోయడం వల్ల వారి చదువు, ఎదుగుదల, భవిష్యత్తు అవకాశాలు దెబ్బతింటాయని వివరించారు. గ్రామంలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలిస్తే వెంటనే అడ్డుకొని సంబంధిత అధికారులకు సమాచారం అందిస్తానని తెలిపారు.బాల్య వివాహాల నివారణలో గ్రామ ప్రజలు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అలాగే నేటి బాలలు, విద్యార్థులు మాదకద్రవ్యాలు, ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్లు,సామాజిక మాధ్యమాలను జాగ్రత్తగా ఉపయోగించాలని, గుర్తుతెలియని లింకులు తెరవడం, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవడం, ఆన్‌లైన్ మోసాలకు గురికావడం వంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.బాలలపై వేధింపులు జరిగినా, ఎవరైనా ఆపదలో ఉన్నా తక్షణ సహాయం కోసం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు ఫోన్ చేయవచ్చని, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కార్యక్రమంలో వివరించారు. అనంతరం అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు నాగ సీతారత్నం బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా బాల్య వివాహాల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కొండపల్లి ఉమారాణి, ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, ఉపాధ్యాయులు పీతం వెంకటేష్,రామకృష్ణ,వెంకమ్మ, అంజమ్మ,మేరమ్మ, గంగోత్రి తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరిని కూడ వదలకుండా బీమా చేయించాలి.

బీమా గురించి ప్రతీ పల్లెలో టాం...టాం వేయించాలి.

కేంద్రాల వద్ద సౌకర్యాల కల్పన లో నిర్లక్ష్యం వద్దు.

జిల్లా పరిషత్ ఇంచార్జీ సీఈవో పి.శ్రీనివాసరావు.



నేలకొండపల్లి, నవంబర్ 20 ప్రజా జ్యోతి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకంలో ఏ ఒక్కరిని కూడ వదలకుండా అందరికి చేయించాలని జిల్లా పరిషత్ ఇంచార్జీ సీఈవో పి.శ్రీనివాసరావు సూచించారు. మండలం లోని ఆజయ్ తండా లో ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా కేంద్రం ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రం వద్ద సౌకర్యాలను పరిశీలించారు. త్రాగునీరు, ప్రజలకు టెంటు, ప్రతీ ఒక్కరికి కుర్చీ సౌకర్యం కల్పించటంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. ఒక్కో కుటుంబం కు " ఎంత సమయం పడుతుంది... ఎన్ని కుటుంబాలు ఉన్నాయి. ఆన్లైన్ నమోదు ఎలా చేస్తున్నారు... పలు విషయాలను కేంద్రం లో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...జిల్లాలోని అన్ని పంచాయతీలలో ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా వర్తిస్తుందన్నారు. నామిని ఒక్కరూ లేదా ఇద్దరు వారి ఇష్టం వచ్చిన వారిని పేట్టుకోవచ్చునని పేర్కొన్నారు. ప్రతీ రేషన్కార్డుదారులు తప్పకుండా రావాలని సూచించారు. బీమా గురించి ప్రతీ పల్లెలో -టాం...టాం వేయించాలని ... అదే విధంగా సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. జిల్లాలో విజయవంతంగా "నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. బృహత్తర కార్యక్రమం లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, తహశీల్దార్ పి.రాంప్రసాద్, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, సర్పంచ్ తేజావత్ శివాజీ, పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు వినియోగాన్ని పూర్తిస్థాయిలో అరికట్టాలి

ప్రాణాంతక వ్యాధులకు పొగాకు ప్రధాన కారణం

ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అరుణ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి పొగాకు వినియోగం ప్రజారోగ్యానికి పెను ముప్పుగా పరిణమిస్తోందని, దీని వల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు సంభవిస్తున్నాయని ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అరుణ అన్నారు. శుక్రవారం న్యాయబజార్ ఉన్నత పాఠశాలలో పొగాకు వినియోగం దానివల్ల వస్తున్న అనర్థాలు పరిస్థితులను వివరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొగాకు వినియోగాన్ని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. యూపీహెచ్ సి వెంకటేశ్వరనగర్ వైద్యాధికారి డాక్టర్ ఐ దేవిశ్రీ మాట్లాడుతూ పొగాకు వినియోగం వల్ల నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులతో పాటు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ముఖ్యంగా యువత పొగాకు ఉత్పత్తులకు అలవాటు పడకుండా అవగాహన కల్పించాలని సూచించారు.పొగాకు వినియోగం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి,ఆరోగ్యకరమైన జీవనశైలిపై చైతన్యం తీసుకురావాలని పేర్కొన్నారు. అనంతరం పోగాకు వినియోగనికి వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సోహెల్, హెచ్ఈఓలు,బి వీరన్న, ఎన్ సత్యనారాయణ, సూపర్‌వైజర్ జెడ్.ఎస్.జయపాల్,ప్రధానోపాధ్యాయురాలు చావా ఉషారాణి, ఇతర వైద్య, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్యాంగుల పేరుతో హల్‌చల్ చేస్తే కఠిన చర్యలు ఇన్స్పెక్టర్ ఎండీ.సాధిక్ పాషా

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



చంటి భాయ్ గ్యాంగ్ పేరుతో కొంతమంది సోషల్ మీడియాలో హంగామా సృష్టిస్తున్న నిందితులపై కేసుల నమోదు చేసినట్లు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సాబీర్ పాషా తెలిపారు. చంటి భాయ్ గ్యాంగ్ అంటూ గ్రూపులుగా ఏర్పడి సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తూ,ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా పోస్టులు, వీడియోలు పెడుతున్న నగరంలోని శుక్రవారపుపేట చెందిన మహ్మద్ వజీద్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు తెలిపారు.సోషల్ మీడియాను వేదికగా చేసుకుని గ్యాంగుల పేరుతో హడావుడి చేయడం,బెదిరింపులకు పాల్పడటం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను తీవ్రంగా పరిగణిస్తున్న పోలీసులు వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.సోషల్ మీడియాలో గ్యాంగుల పేరుతో ప్రచారం చేసుకుంటూ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తే ఉపేక్షించేది లేదని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

బౌద్ధ చారిత్రక ఆనవాళ్ల కు స్కానింగ్ కు ఏర్పాట్లు





అత్యాధునిక యంత్రాలతో 10 మీటర్ల లోతు వరకు గుర్తింపు.

"నేటి నుంచి బౌద్ధక్షేత్రం పరిసరాలలో ఎన్టీఆరా సర్వే. మూడు రోజుల పాటు ఎన్టీఆర్ టీమ్ సర్వే కు ఏర్పాట్లు.

పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు,

నేలకొండపల్లి, నవంబర్ 20 ప్రజా జ్యోతి: దక్షిణ భారతదేశంలో కెల్లా అతి పెద్దదైన బౌద్ధక్షేత్రం పరిసరాలలో పురాతన కట్టడాలు, స్థూపం చారిత్రక ఆనవాళ్లు ను గుర్తించేందుకు అత్యాధునిక యంత్రాలతో శనివారం నుంచి సర్వే చేపట్టనున్నారు. శుక్రవారం సర్వే కు సంబంధించిన ఏర్పాట్లు ను పురావస్తు శాఖ డిప్యూటీ, డైరెక్టర్ నాగరాజు పర్యవేక్షించారు. సర్వే బృందం ఎక్కడెక్కడ భూమి ని స్కానింగ్ చేయాలనే విషయంలో పలు చోట్ల మార్కింగ్ ఏర్పాటు చేశారు. బౌద్ధక్షేత్రం తో పాటు, బైరాగి గుట్ట తదితర ప్రాంతాలను . ఎంపిక చేశారు. నేలకొండపలి బౌదకేతం అభిమదిలో మాపర్ పాన్ లో భాగంగా నేషనల్ జియోగ్రఫీ రీసెర్స్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ (ఎన్ఆర్ఎ) బృందం సర్వే చేపట్టనున్నది. క్షేత్ర పరిసరాలలో కట్టడాలు, చారిత్రక ఆనవాళ్లు, భూమి విస్తీరణం, బౌద్ధులు నివాసం, వారు వినియోగించిన వస్తువులు తదితర అంశాల పై సమగ్రంగా సర్వే చేసి మాష్టర్ ప్లాన్ ను రూపొందించేందుకు కార్యచరణను సిద్ధం చేశారు. ఎన్టీఆర్ బృందం ఆత్యాధునిక యంత్రాలతో భూమి ని స్కానింగ్ చేయనున్నారు. దాదాపు 10 మీటర్ల లోతు వరకు భూమిలో ఉన్న కట్టడాలను గుర్తించనున్నట్లు తెలిపారు. ఏర్పాట్లు ను పర్యవేక్షించిన పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్నాగరాజు మాట్లాడారు... ఎన్టీఆస్ఐ సర్వే ను మూడు రోజుల పాటు చేసిన తరువాత..భూమి స్కానింగ్ లో వచ్చిన నివేదిక ఆధారంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పురావస్తు శాఖ తవ్వకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. భూమి స్కానింగ్లో చారిత్రక కట్టడాలు, ఆనవాళ్లు ను గుర్తిస్తారన్నారు. త్వరలోనే అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 'ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, పురావస్తు శాఖ ఏడి గంగాదేవి, జేఈ శంకర్, ఎనిర్వాల్ గ్రీన్వే సంస్థ చైర్మన్ దుడ్డెల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

వ్యాక్సినేషన్, ఎన్.సి.డి స్క్రీనింగ్‌లలో 100% లక్ష్యాలను సాధించాలి

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు ఆదేశం

భారీ వర్ష సూచన నేపథ్యంలో వైద్య సిబ్బందికి సెలవులు రద్దు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ప్రభుత్వ ఆసుపత్రులలో సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించి, సాధారణ ప్రసవాలను గరిష్ట స్థాయిలో ప్రోత్సహించాలని ఖమ్మం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ రామారావు వైద్య సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, శుక్రవారం ఐ.డి.ఓ.సి లోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లా స్థాయి పర్యవేక్షక సిబ్బంది, ఆశా నోడల్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.?ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రామారావు క్షేత్రస్థాయి ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తూ అధికారులకు,సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.

సెలవుల రద్దు: నవంబర్ 20, 21 తేదీలలో భారీ వర్ష సూచన ఉన్నందున వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి ఎటువంటి సెలవులు మంజూరు చేయబడవని స్పష్టం చేశారు. సిబ్బంది అందరూ అంకితభావంతో విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

సాధారణ ప్రసవాల పెంపు: గర్భిణీ స్త్రీలకు ప్రారంభ దశ నుండే సరైన అవగాహన,పౌష్టికాహారం, నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలన్నారు.వారానికి రెండుసార్లు టీకా సెషన్లు: సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం కింద ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతి వారం బుధవారం మరియు శనివారం రోజులలో తప్పనిసరిగా టీకా సెషన్లను నిర్వహించాలన్నారు.



హెచ్.పి.వి వ్యాక్సినేషన్: హెచ్.పి.వి వ్యాక్సిన్ తీసుకోకుండా మిగిలిపోయిన అర్హులైన బాలికలను తక్షణమే గుర్తించి, వారందరికీ టీకాలు వేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

క్షేత్రస్థాయి పర్యవేక్షణ, ఎన్.సి.డి స్క్రీనింగ్: పర్యవేక్షక సిబ్బంది గ్రామ స్థాయిలో జరిగే వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయి పర్యటనలు ముమ్మరం చేయాలన్నారు. అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి 100% లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. జిల్లాలో ఆరోగ్య సూచికలలో సంతృప్తికరమైన ఫలితాలు సాధించే వరకు ఇకపై ఈ ప్రత్యేక సమీక్షా సమావేశాలు నిరంతరాయంగా కొనసాగుతాయని డీఎంహెచ్ఓ హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి , జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణ, దుర్గా మల్లేశ్వరి, డీపీఓ దుర్గ,డివిఎల్ఎం రమణ, ఎస్ఓ వీరయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ గీత తదితర జిల్లా అధికారులతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న పర్యవేక్షక సిబ్బంది, ఆశా నోడల్ అధికారులు పాల్గొన్నారు.

చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా ఆధ్వర్యంలో విజయవంతంగా

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు

కార్యక్రమం-- విద్యార్థుల ప్రతిభకు విశేష ప్రోత్సాహం





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా ఆధ్వర్యంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుడా చైర్మన్ పూవాళ్ళ దుర్గా ప్రసాద్, డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ డీసీసీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, ఏఎంసీ చైర్మన్ హనుమంతు రావు, కమర్తపు మురళి, రావూరి సాయిధబాబు,పుచ్చకాయల వీరభద్రం తదితరులు హాజరయ్యారు.సుడా చైర్మన్ పూవాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ, చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా గారి ప్రత్యేక చొరవతో వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలను ఎంతో ఘనంగా, క్రమబద్ధంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ప్రతి కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో, అందరినీ సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా నిర్వహించిన చైర్మన్ గారి కృషిని ప్రశంసించారు.డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులు, యువతలో పఠనాసక్తి పెంపొందించడంతో పాటు వారిలోని ప్రతిభను వెలికితీసేలా చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా గారు చేపట్టిన కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. వారం రోజుల పాటు అన్ని కార్యక్రమాలను ఎంతో చక్కగా నిర్వహించిన చైర్మన్, కార్యదర్శి, సిబ్బందిని అభినందించారు.అనంతరం వారోత్సవాల్లో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, డాన్స్, యోగా తదితర పోటీల విజేతలకు బహుమతులు,ప్రశంసా పత్రాలు అందజేశారు.వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా గారు మాట్లాడుతూ 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయడంలో సహకరించిన ముఖ్య అతిథులు,ప్రజాప్రతినిధులు, పాఠశాలల యాజమాన్యాలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు,కార్యదర్శి మరియు గ్రంథాలయ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఖమ్మం జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ,సహకారంతో జిల్లా గ్రంథాలయ సంస్థకు నూతన భవనం అందుబాటులోకి రానుండటం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు.గ్రంథాలయ అభివృద్ధికి, విద్యార్థులు మరియు నిరుద్యోగ యువతకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మంత్రి అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. వచ్చే సంవత్సరం 60వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో అందుబాటులోకి రానున్న నూతన గ్రంథాలయ భవనంలో మరింత ఘనంగా నిర్వహించుకుందామని ఆకాంక్షించారు. అందరి సహకారంతో ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి.పద్మజ, గ్రేడ్-1 లైబ్రేరియన్ సి.హెచ్. మాలసూరు, గ్రేడ్-3 లైబ్రేరియన్లు బాబు,వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ పి. సంతోష్,ఇతర సిబ్బంది,విద్యార్థులు,ఉపాధ్యాయులు , పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

నడిరోడ్డుపై కత్తులు, తల్వార్లతో పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ఇన్స్పెక్టర్ రామకృష్ణ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి తల్వార్ వంటి పదునైన ఆయుధాలను బహిరంగంగా ప్రదర్శిస్తూ, నడిరోడ్డుపై పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం,శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఏమాత్రం ఉపేక్షించేది లేదని టూ టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ హెచ్చరించారు.గురువారం రాత్రి నగరంలోని ఘట్టయ్య సెంటర్లో తల్వార్ వంటి పదునైన ఆయుధాలను బహిరంగంగా ప్రదర్శిస్తూ,నడిరోడ్డుపై పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న చింతకాని మండలం,చిన్నమండవ చెందిన వోలోజీ రాకేష్ 21 ను టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని చట్టపరమైన చర్యలు నిమిత్తం ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు అప్పగించారని ఇన్స్పెక్టర్ తెలిపారు.చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటూ ప్రజల భద్రతకు భంగం కలిగించేలా వ్యవహరించే వారిని ప్రత్యేకంగా గుర్తించి, నిందితులపై కేసులు నమోదు చేయడంతో పాటు చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో ఇలాంటి ఆయుధాల ప్రదర్శనలతో కూడిన వీడియోలు, పోస్టులు పెట్టినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజల భద్రత,శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ను పునరుద్ధరించాలి

,అదనపు కలెక్టర్ కు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వినతి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం జిల్లాలో గతంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు అందుబాటులో ఉన్న వాటిని కొనిజర్ల 6,ఖమ్మం రూరల్ 9, చింతకాని, మండలంలో పొద్దుటూరు ఒకటే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలుగా విలీనం చేయటం వల్ల రైతులకు వస్తున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పాత పద్ధతిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను తిరిగి పునరుద్దించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లారైతు సంఘం బృందం శుక్రవారం ఖమ్మం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గారికి వినతి పత్రాన్ని అందజేసినారు.కొణిజెర్ల మండలంలో తనికెళ్ల, కొత్త కాసారం, సింగరాయపాలెం తోపాటు ఖమ్మం రూరల్ మండలంలో ఎం వెంకటాయపాలెం, కామంచికల్ గుదిమళ్ళ తల్లంపాడు చింతకాని మండలం పొద్దుటూరు లో పాత పద్ధతిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను పునరుద్ధరించి రైతులు పంట రుణాలు పొందటానికి ఎరువులు విత్తనాలు తెచ్చుకోవడానికి ధాన్యం విక్రయించడానికి ఇతర సహకార సేవలు సులభం కోసం ప్రయాణించే సమయం ధనం వృధా కాకుండా ఆ ప్రాంతాల చిన్న ,సన్న, కౌలు, రైతులు రైతులకు సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు గాని తీవ్ర అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం ద్వారా పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర నాయకులు మిడి కంటి వెంకటరెడ్డి జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు బాణావత్ రామకోటి జిల్లా రైతు సంఘం కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు కలిసిన రైతు సంఘం బృందం కలెక్టర్ గారి ద్వారా ప్రభుత్వాన్ని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘాలు పునరుద్ధరించి సమయంలో వ్యవసాయ సహకార సంఘాల సభ్యులు ను అభిప్రాయాలు తీసుకోకుండా సంఘాలను ఏర్పాటు చేస్తే రైతులు తీవ్ర ఇబ్బందులకు పడాల్సిన పరిస్థితి రైతులకు వస్తుందని ప్రభుత్వం గమనించాలని



వారు పేర్కొన్నారు రైతులకు ఎరువులు విత్తనాలు రుణాలు పంపిణీలో అనేక ఇబ్బందులు వచ్చిన సంగతి అధికారులకు ప్రభుత్వానికి కూడా తెలిసిన విషయమే రైతుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని రైతులకు సులభంగా ఉండే విధంగా వ్యవసాయ సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు చేసేందుకు తెచ్చిన జీవో రైతులకు ఉపయోగపడే విధంగా రైతుల అభిప్రాయాలను సేకరించి సహకర సంఘాలను రైతులకు అందుబాటులో ఉండేవిధంగా నిర్ణయాలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కి విజ్ఞప్ చేశారు.

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కార్తిక పూజలు,వనభోజనాలు







ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : శుక్రవారం ఖమ్మం విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ వారి కార్యాలయం లో ఉసరి చెట్టు వద్ద కార్తిక పూజలు చేసినారు, అనంతరము ఉద్యోగులు ఆవరణలో ఏర్పాటు చేసిన వాతావరణంలో కార్తీక భోజనాలు చేసినారు. ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక ,సాంప్రదాయ శోభను సంతరించుకున్నది. ఆఫీస్ ఆవరణలో ఉన్న పచ్చని చెట్ల నీడన మధ్యాహ్న భోజన విరామ సమయంలో జరిగినది. ఈ కార్యక్రమంలో సూపరింట్ డింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి .శ్రీనివా సా చారి దంపతుల తో పూజ చేయించినారు, ఉన్నతాధికా రులు పాల్గొన్నారు,టెక్నికల్ డి ఇ కిరణ్ కుమార్, సీనియర్ ఎకౌంట్స్ అధికారి జి శ్రీధర్ ,విజిలెన్స్ డివిజనల్ ఇంజనీర్ టి.వెంకటేశ్వర్లు, అకౌంట్స్ రెవిన్యూ, అధికారి శ్రీధర్, నాగ మల్లేశ్వర రావు,ఖాదర్ బాబా,ఉమామహేశ్వరి,సీతారాం గోపాల్, రవికుమార్, ప్రసాద్,కిరీటా చారి, తాసిల్దార్ రమణి ,మహిళలు పాల్గొన్నారు ,ఈ పూజా నిర్వహణలో రజిని ,మానస,థాత్రి ,సౌజన్య, భవాని, లక్ష్మి, మౌలికలు ఆధ్వర్యము వహించినారు. కార్యక్రమము లో పలువురు అధికారులు ఇంజనీర్లు,అకౌంట్స్ ,ఆఫీసు స్టాపు పాల్గొన్నారు.

ముగ్గురాళ్లపైనే బీటీ రోడ్డు

-మొదటిపేజీ తరువాయి



అనుమానాలకు తావిస్తోంది. ముదిగొండ మండలంలోని మేడేపల్లి నుంచి యడవల్లిలక్ష్మీపురం వరకు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.4 కోట్ల నిధులతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు గాలికొదిలేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనులకు నిబంధనల ప్రకారం ఉపయోగించాల్సిన నాణ్యమైన మట్టికి బదులుగా ముగ్గురాళ్లతో కూడిన మట్టిని వినియోగిస్తున్నారని గతంలోనే కథనాలు వెలువడ్డాయి. అయినప్పటికీ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

వార్తలు వచ్చినా మారని తీరు

ప్రజాధనంతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని పలుమార్లు ప్రజలు కోరుతున్నా అధికారుల తీరు మారడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముగ్గురాళ్ల మట్టిని తొలగించకుండా దానిపైనే కంకర పోసి పనులు కొనసాగించడం వెనుక ఎవరున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాంట్రాక్టర్, సబ్ కాంట్రాక్టర్ల వ్యవహారశైలిపై అనుమానాలు వ్యక్తమవుతుండగా, అధికారుల పర్యవేక్షణ లేకపోవడం పనుల నాణ్యతపై తీవ్ర ప్రభావం చూపుతోంది. సబ్ కాంట్రాక్టర్లతో అధికారులు కుమ్మక్కయ్యారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

ప్రజాధనం వృథా అయితే బాధ్యత ఎవరిది..!

రూ.4 కోట్ల భారీ వ్యయంతో నిర్మిస్తున్న రోడ్డు పనుల ప్రారంభ దశలోనే నాణ్యతపై ప్రశ్నలు తలెత్తడం, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పనులు యథావిధిగా కొనసాగడం ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి నిర్మాణాలతో రోడ్డు కొద్దికాలానికే దెబ్బతింటే మళ్లీ మరమ్మతుల పేరుతో ప్రజాధనం ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. నాణ్యతతో రోడ్లు నిర్మించాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా..! లేక కాంట్రాక్టర్లు, సబ్ కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యమే కొనసాగుతోందా..! అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పనులను నిలిపివేసి, వినియోగిస్తున్న మట్టి, కంకర నాణ్యతను సాంకేతిక నిపుణులతో పరీక్షించాలి. నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపట్టినట్లు తేలితే సంబంధిత కాంట్రాక్టర్, సబ్ కాంట్రాక్టర్‌తో పాటు పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో రూ.4 కోట్ల ప్రజాధనం వృథా అయినా పట్టించుకునే వారెవరనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులదే.

ట్రాక్టర్ డీకొని ముగ్గురు కు గాయాలు.



నేలకొండపల్లి, నవంబర్ 20 ప్రజా జ్యోతి: ప్రమాదవశాత్తు బైక్ పై వస్తున్న వారిని ట్రాక్టర్ డీకొన్న ఘటన లో ముగ్గురు కు గాయాలైయ్యాయి. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ముదిగొండ మండలం లోని పెద్ద మండవ గ్రామానికి చెందిన చేకూరి నాగరాజు శుక్రవారం ప్రణతీ, భార్గవ్ అనులి చిన్నారులను తీసుకుని సింగారెడ్డిపాలెం గురుకుల పాఠశాలకు వస్తున్నాడు. అదే సమయంలో గడ్డితో వస్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బైక్ ను ఢీకొట్టింది. దీంతో నాగరాజు, ప్రణతీ, భార్గవ్ లకు గాయాలైయ్యాయి. ప్రమాదంతో చిన్నారులు ఆందోళన చెందారు. ప్రమాదం జరిగినప్పటికీ పట్టించుకోకుండా ట్రాక్టర్ అక్కడి నుంచి 4 పోవటం పట్ల కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరిని నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

న్యూ లక్ష్మీపురంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కార్యక్రమం



ముదిగొండ నవంబర్ 20 (ప్రజా జ్యోతి) న్యూ లక్ష్మీపురం గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలకు సంబంధించిన కుటుంబ జీవిత బీమా వివరాల నమోదు ప్రక్రియను చేపట్టారు. కంప్యూటర్ ఆపరేటర్ పల్లెపొంగు గౌతమి ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలో చురుగ్గా పాల్గొని సిబ్బందికి సహకరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్ మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే ప్రభుత్వం ఈ బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మారుతి వీరయ్య, గడ్డం బాబు తదితరులు పాల్గొన్నారు.

సర్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ

బోనకల్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి): సర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని వివిఆర్ గార్డెన్లో శుక్రవారం రాత్రి మధిర నియోజకవర్గ స్థాయి సర్ ప్రక్రియపై సూపర్వైజర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యఅతిథిగా నూతి సత్యనారాయణ హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హత కలిగిన ఓటరు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటరుగా నమోదు అయ్యేవిధంగా సూపర్వైజర్లు పర్యవేక్షణ చేయాలని అన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్కరి ఓటు తొలగించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్ ప్రాధాన్యత నేపథ్యంలో సూపర్వైజర్లు, బిఎల్ఎ లు తమ తమ గ్రామాలలో పర్యవేక్షణ చేస్తూ అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు



చేయించాలని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, సర్ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ దుద్దిళ్ళ శ్రీనుబాబు, మధిర నియోజకవర్గం కోఆర్డినేటర్ మల్లెల విజయ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, మధిర నియోజకవర్గ ఐదు మండలాల సూపర్వైజర్లు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

బోనకల్ తహసిల్దార్ చల్లూరి సుధాకర్

మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన తహసిల్దార్

బోనకల్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని విద్యను అందించాలని మండల తహసిల్దార్ చల్లూరి సుధాకర్ ఆదేశించారు. మండల కేంద్రంలో గల జ్యోతిబాపూలే పాఠశాలను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులతో ఉపాధ్యాయులు విద్యాబోధన ఎలా చేస్తున్నారని మీకు అర్థం అవుతుందా అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలసి తాహసిల్దార్,ప్రిన్సిపాల్ లింగం జ్యోతిర్మయి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గురుకుల పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. మెనూ



ప్రకారం విద్యార్థులకు ఎట్టి పరిస్థితులలోనూ నాణ్యమైన భోజనం అందించాలని అదేవిధంగా విద్యార్థుల ఆరోగ్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను ఆయన సూచించారు. భోజన విషయంపై ప్రిన్సిపాల్ నిత్యం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. విద్యార్థులకు జరగరాని సంఘటన ఏదైనా జరిగితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రిన్సిపాల్ లింగం జ్యోతిర్మయి ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రారంభం

పర్యవేక్షించిన మండల ప్రత్యేక అధికారి అనంతారం శ్రీనివాస్, ఎంపీడీవో రురావత్ రమాదేవి

బోనకల్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి): మండలంలోని మొదటిరోజు ఐదు గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. చిరునోముల, బోనకల్, రావినూతల, కలకోట, రామాపురం గ్రామాలలో ఈ పథకాన్ని ప్రారంభించారు. మండల ప్రత్యేక అధికారి అనంతారం శ్రీనివాస్, ఎంపీడీవో రురావత్ రమాదేవి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఐదు గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన కేంద్రాలను సందర్శించి, పథకం అమలు తీరును, డేటా ఎంట్రీ ప్రక్రియను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... షెడ్యూల్ ప్రకారం సంబంధిత గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకానికి సంబంధించిన లబ్ధిదారుల వివరాల నమోదు (డేటా ఎంట్రీ) ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు మంద మంగమ్మ,



భూక్య బద్రునాయక్, పైడిపల్లి అనిత, అనుమోలు చంద్రకళ, బానోత్ జ్యోతి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పరిపాలన అధికారులు, ఉపసర్పంచ్ లు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గోకినేపల్లి గ్రామంలో ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభం

ప్రజలందరి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపూడి బుచ్చి రామయ్య



ముదిగొండ నవంబర్ 20 (ప్రజా జ్యోతి) ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామం లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపూడి బుచ్చిరామయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మినేని రమేష్ బాబు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ప్రతి ఒక్కరు ఇందిరమ్మ భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ పెరుమాళ్ళ పల్లి శ్రీనివాసరావు ఉపసర్పంచ్ మీగడ. శ్రీనివాసరావు గ్రామకార్యదర్శి మేకల పావని జిపిఓ చంద్రశేఖర్ మీగడ శ్రీనివాస్ తోటమళ్ళ రవి తోటమళ్ళ సతీష్ మీగడ నాగేశ్వరావు పొన్నం రమేష్ పద్మాల వెంకటనారాయణ బాబు నాయక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఏపీ నుంచి అక్రమంగా తరులుతున్న పశువుల పట్టివేత.

-మొదటిపేజీ తరువాయి



మండలంలోని పైనంపల్లి టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనీఖీ చేస్తున్నారు. ఈ తనీఖీలలో రెండు టాటా ఏసీ వాహనాలలో 19 పశువులను కుక్కి తరలిస్తున్నారు. గుర్తించిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆక్రమంగా తరలిస్తున్న ఆరుగురు పై కేసు నమోదు చేశారు. నలుగురు ను అరెస్ట్ చేశారు. వారిలో" కాల శివ (20), వెంకటరమణ, (23), సింహాద్రి (19), కొర్ర ప్రసాద్ (24) లను అరెస్ట్ చేశారు. ఈ కేసులో వెంకటశివ (25), రమేష్ (19) ఉన్నారు. పశువులను పాల్వంచ గోశాల కు తరలించినట్లు ఎస్సై పి.శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత...

ఏపీ నుంచి అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న ట్రాక్టర్లు స్థానిక పోలీసులు పట్టుకున్నారు. కొత్తకొత్తూరు గ్రామం వద్ద వాహనాలు తనీఖీ చేస్తుండుగా...కోనంగి రమేష్, మేడ నాగరాజు లు ఇసుకను నేలకొండపల్లి కి తరలిస్తుండుగా పట్టుకున్నారు. వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి.శ్రీనివాసరెడ్డి తెలిపారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన నలుగురు వైద్యుల సస్పెన్షన్

జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి విధుల పట్ల నిర్లక్ష్యం వహించి, సమయపాలన పాటించని మధిర ఏరియా ఆసుపత్రికి చెందిన నలుగురు వైద్యులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ?ఈ నెల 19న మధిర ఏరియా ఆసుపత్రిలో జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ నిర్వహించిన సమావేశంలో వైద్యులు, సిబ్బంది అందరూ తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, లేనిపక్షంలో కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. అయినప్పటికీ, శుక్రవారం (20.11.2026) నాడు నిర్దేశిత సమయానికి విధులకు హాజరుకాకపోవడంతో ఆసుపత్రి కార్యకలాపాలకు, ప్రజలకు అందాల్సిన వైద్య సేవలకు ఆటంకం కలిగే అవకాశం ఉన్నందున ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించామని తెలిపారు.?మధిర ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఇచ్చిన నివేదిక మేరకు, జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసారం, తెలంగాణ సివిల్ సర్వీసెస్ (సీసీఏ) నిబంధనలు–1991 లోని రూల్ 8(1)(ఎ) కింద నలుగురు వైద్యులను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ తెలిపారు. సస్పెన్షన్‌కు గురైన వారిలో డిప్యూటీ సివిల్ సర్జన్ (జనరల్ మెడిసిన్) డాక్టర్ కె. అనిల్ కుమార్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (పిడియాట్రిక్స్) డాక్టర్ డి. శ్రీను, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (ఆర్థోపెడిక్స్) డాక్టర్ ఎం. వెంకటేశ్వర్లు, మరియు సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (రేడియాలజీ) డాక్టర్ పి. శ్రీకాంత్ ఉన్నారన్నారు.సస్పెన్షన్ కాలంలో వీరందరి హెడ్ క్వార్టర్స్ ఖమ్మంగా నిర్ణయించబడిందని, ముందస్తు అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.అలాగే, తమ వద్ద ఉన్న రికార్డులు, ఫైళ్లు, పరికరాలను మెడికల్ సూపరింటెండెంట్ సూచించిన అధికారికి అప్పగించాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి అలసత్వం వహించినా ఉపేక్షించేది లేదని, వైద్యులు,సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

కిషోర్ నాయక్ గృహప్రవేశ వేడుకకు హాజరైన దయాకర్ రెడ్డి గారు



ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి : కాంగ్రెస్ పార్టీ ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షులు భానోత్ కిషోర్ నాయక్ గృహప్రవేశ వేడుక 26వ డివిజన్ పరిధి(పెద్దతండా) లో శుక్రవారం జరగగా.. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి గారి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వస్త్రాలు అందజేసి.. శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, పలువురు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రెచ్చిపోతున్న మట్టి మాఫియా





బోనకల్,నవంబర్ 20(ప్రజా జ్యోతి): ఎటువంటి అనుమతులు లేకుండా మండల పరిధిలో చిరునోముల గ్రామంలో అక్రమ మట్టి రవాణా జరుపుతూ మట్టి మాఫియా దారులు రెచ్చిపోతున్నారు. ఈ అక్రమ మట్టి మాఫియాకు అడ్డుకునే నాథుడే కరువయ్యాడనే విమర్శలు ఆ గ్రామస్తుల నుండి జోరుగా వినిపిస్తున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టి తవ్వకాలు, రవాణా జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ మట్టి రవాణా వెనుక రెవెన్యూ అధికారుల అండదండలు ఉన్నాయా? అనేది జోరుగా ఆరోపణలు వస్తున్నాయి. లేక మట్టి మాఫియాను అరికట్టడానికి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపించిందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తహసీల్దార్ కార్యాలయానికి చెందిన ఓ కిందిస్థాయి రెవెన్యూ అధికారి అన్నీ తానై వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. తహసీల్దార్‌కు తెలియకుండానే గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం కోన సాగుతున్నట్లు అనే ఆరోపణలు తలెత్తుతున్నాయి. గత కొన్ని రోజులుగా ఇదే తంతు కొనసాగుతుండగా అధికారులకు సమాచారం అందించిన ఈ మట్టి మాఫియాను అరికట్టలేకపోయారని మండల ప్రజలు అంటున్నారు. దీనితో అధికారులు పట్టించుకోకపోవడంతో మట్టి మాఫియా దారులు ఆటపాటలుగా, సరదాగా తోలుకుంటూ పట్టపగలే ఈ దందాను కొనసాగిస్తున్నారు. మైనింగ్ శాఖ అనుమతులు లేనప్పటికీ బహిరంగంగా మట్టి తోలకాలు జరుగుతున్న అధికారులు మాకు ఏమీ తెలియదులే అన్నట్లుగా వ్యవహరించడం గమనార్హం. చిరునోముల లో జరిగే అక్రమ మట్టి మాఫియాను అరికట్టడంలో మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని మండల ప్రజలు అంటున్నారు. మాకు ఎవరు అడ్డు లేరులే అన్న చందంగా ఈ మట్టి మాఫియా కొనసాగుతుంది. దీనితో అక్రమంగా మట్టి తోలుతున్న టిప్పర్లను స్థానికులు అడ్డుకున్నారు. అసైన్డ్ భూములే లక్ష్యంగా పెట్టుకొని జెసిబిల సహాయంతో 10 నుండి 20 అడుగుల లోతు వరకు తవ్వుతూ ఈ మట్టి మాఫియా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నారు. ఆంధ్రకు చెందిన టిప్పర్ల సహాయంతో ఈ మట్టి దందా కొనసాగిస్తున్నారు. జెసిబిల సహాయంతో పరిమితికి మించిన కొయ్యలు తవ్వుతూ వర్షాకాలం వస్తే ఆ గోతులలో నీళ్లు నిలిచి పశువులకు ప్రమాదాలు జరిగే సూచనలు మెండుగా కనిపిస్తున్నాయి. అయినా సరే అన్నీ తెలిసి కూడా అధికారులు ఏమీ పట్టనట్లుగా వ్యవహరించడంపై ఆరోపణలు తీవ్రంగా వస్తున్నాయి. అధికారులు మౌనంగా ఉండటంపై వారికి ముడుపులు ముట్టాయని, అందుకే అటువైపు కన్నెత్తి చూడటం లేదని ఆ గ్రామస్తులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. జెసిబిల సహాయంతో విచ్చలవిడిగా తవ్వకాలు జరుపుతూ ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతున్న సరే మైనింగ్ ,రెవెన్యూ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుంది. పట్టపగలే టిప్పర్ల సహాయంతో అక్రమ మట్టిని రమణా చేస్తుంటే స్థానిక రెవెన్యూ శాఖ అధికారులు చూసి చూడనట్లుగా ఉండటంపై పలు అనుమానాలు వస్తున్నాయి. ఈ మట్టి మాఫియా కు ఎవరి అండదండలు ఉన్నాయనేది మండలంలో జోరుగా చర్చ నడుస్తున్నాయి. పట్ట పగలే బహిరంగంగా మట్టి మాఫియా చెలరేగుతుంటే అధికారులకు కనిపించడం లేదా అంటూ స్థానికులు మండిపడుతున్నారు. ముఖ్యంగా ఈ మట్టి మాఫియా దారులకు రాజకీయ నాయకుల అండతోపాటు, రెవెన్యూ శాఖ అధికారుల అండదండలు కూడా ఉన్నట్లు తెలుస్తుంది.? పేదలకు కేటాయించిన అసైన్డ్ భూములే అక్రమ మట్టి తవ్వకాలకు లక్ష్యంగా మారుతున్నాయా? అనే ఆందోళన స్థానికుల్లో నెలకొంది. పేదల భూముల నుంచి మట్టిని తరలిస్తూ వారి హక్కులకు భంగం కలిగిస్తున్నారనే ఆరోపణలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. మరోవైపు అధిక లోడుతో భారీ టిప్పర్లను నడపడం వల్ల నూతన బీటీ రోడ్లు బీటలు బారుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి సైతం టిప్పర్ల ద్వారా మట్టి రవాణా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ రవాణాకు అవసరమైన అనుమతులు ఉన్నాయా? మట్టి ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారు? ఎక్కడికి తరలిస్తున్నారు? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చిరునోములలో జరుగుతున్న మట్టి తవ్వకాలు పై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై , అక్రమ మట్టి దారులకు అండగా నిలుస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

ఇందిరమ్మ పాలనలో పేదల సొంతింటి కల సాకారం.



పాలేరు ఆర్.సీ నవంబర్20 ప్రజా జ్యోతి కూసుమంచి: పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో మంజూరైన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకటరెడ్డి లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేశారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న తమ కల నెరవేరుతుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమ కుటుంబాలకు సొంతింటి భరోసా కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జశ్వంత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ సహాయం బాలకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు జూకురి గోపాలరావు, రామ సహాయం వెంకట రెడ్డి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి మరియు వివిధ గ్రామాల సర్పంచులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రానున్న రోజుల్లో మాదిగ విద్యార్థులే మాదిగ జాతికి నాయకత్వం వహించాలి.ఎమ్మార్పీఎస్

ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ పులిపాటి వెంకన్న మాదిగ



పాలేరు ఆర్.సీ నవంబర్20 ప్రజా జ్యోతి పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలో మాదిగ విద్యార్థుల సమైక్య (ఎమ్మెస్ ఎఫ్) నూతన మండల కమిటీ నిర్మాణమునకు ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి పులిపాటి వెంకన్న మాదిగ, అధ్యక్షత వహించగా అతిథులుగా నియోజకవర్గ ఇన్చార్జి పగిడికత్తుల ఈదయ మాదిగ, మండల సీనియర్ నాయకులు గోపి మల్లేశం మాదిగ పాల్గొని మాట్లాడుతూ రానున్న రోజుల్లో మాదిగల తో పాటు సమాజంలోని పీడిత కులాలకు మాదిగ విద్యార్థులే నాయకత్వం వహించి రాజ్యాధికారం వైపు తీసుకు వెళ్ళవలసిన బాధ్యత విద్యార్థులు తీసుకోవాలని పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమం అనంతరం మాదిగ విద్యార్థి సమైక్య మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు గా జిల్లా నితిన్ మాదిగ ఇంటర్ సెకండ్ ఇయర్, ఉపాధ్యక్షులు ఏపూరి రేవంత్ మాదిగ ఫస్ట్ ఇయర్, మందుల హర్షిత్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గాసంద్ర సిద్దు మాదిగ ఫస్ట్ ఇయర్, సంజన మాదిగ ఫస్ట్ ఇయర్, కార్యదర్శిగా జిల్లా సాత్విక మాదిగ,కోశాధికారి దున్నపోతుల గోపీచంద్ మాదిగ,సహాయ కార్యదర్శి కిన్నెర అంజలి మాదిగ వీరితోపాటు 9 మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

అగ్రహారం గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కార్యక్రమం

ప్రారంభించిన సర్పంచ్ మల్లెల స్వాతి



పాలేరు ఆర్.సీ నవంబర్ 20 ప్రజాజ్యోతి కూసుమంచి మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కార్యక్రమాన్ని సర్పంచ్ మల్లెల స్వాతి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్క కుటుంబ యజమాని తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని, ,తద్వారా ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుర్ర ఉపేందర్, వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు కోటేశ్వరమ్మ, భాగ్యలక్ష్మి, ఇంద్ర అశోక్, నాగమణి, అరుణ, అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు, కంప్యూటర్ ఆపరేటరు గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గంగ బండ తండ గ్రామంలో ఇందరమ్మ కుటుంబ బీమా పథకం ప్రారంభం

గంగబండ తండ సర్పంచ్.వడిత్య. రాజమ్మ



పాలేరు ఆర్.సీ నవంబర్ 20 ప్రజా జ్యోతి కూసుమంచి మండల పరిధిలోనే గంగబండ తండా గ్రామంలో శుక్రవారం ఇందరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని స్థానిక సర్పంచ్ రాజమ్మ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించనున్నట్లు ఆమె తెలిపారు. వివిధ గ్రామపంచాయతీ కార్యదర్శులు దామోదర్, నీరజ మాధవి,కూషా , అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ సిబ్బంది, కంప్యూటర్స్ ఆపరేటర్ గ్రామపంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు ఇందిరమ్మ బీమా కొండంత అండ

పైసా ప్రీమియం లేకుండానే రూ. 5 లక్షల జీవిత బీమా ధీమా

మల్లాయిగూడెం గ్రామంలో నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీవో జస్వంత్ కుమార్, సర్పంచ్ ధరావత్. నరేష్



పాలేరు ఆర్.సీ నవంబర్20 ప్రజా జ్యోతి నిరుపేద,మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భద్రతకు పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని తీసుకొచ్చిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కూసుమంచి ఎంపీడీవో జస్వంత్ కుమార్ మల్లాయిగూడెం గ్రామ సర్పంచి బాదావత్ నరేష్ పిలుపునిచ్చారు.శుక్రవారం మల్లాయిగూడెం గ్రామంలో నమోదు ప్రక్రియను ఎంపీడీవో జస్వంత్ కుమార్ గ్రామపంచాయతీ సర్పంచ్ ధరావత్ నరేష్ లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ బాదావత్ నరేష్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పరితపించే రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిప్రత్యేక చొరవ, దార్శనికతతోనే ఈ బృహత్తర పథకం కార్యరూపం దాల్చిందని కొనియాడారు. ఇంట్లో దీపం వెలుగుతున్నంత సేపే సందడి ఉంటుందని, కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆ ఇంటికి కొండంత అండ అని తెలిపారు. ఆ పెద్దదిక్కుకు అనుకోని ఆపద వస్తే కుటుంబం రోడ్డున పడకూడదని, పిల్లల చదువులు ఆగకూడదన్న ఉన్నత ఆశయంతో ఈ పథకానికి రూపకల్పన చేశారని ప్రశంసించారు.

ఒక్క పైసా భారం లేకుండానే జీవితకాల భద్రత

లబ్ధిదారులు ఒక్క రూపాయి కూడా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేకుండా, ఆ పూర్తి ఆర్థిక భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పిస్తోందని సర్పంచ్ బాదావత్ నరేష్ స్పష్టం చేశారు. ప్రజలు కేవలం పది నిమిషాల సమయం కేటాయిస్తే కుటుంబానికి కొండంత భరోసా లభించే ఈ సువర్ణావకాశాన్ని ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా మల్లయ్య గూడెం గ్రామంలో 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న అర్హులందరూ పేర్లు నమోదు చేసుకోవాలని,ఏ ఒక్క కుటుంబం కూడా ఈ పథకానికి దూరం కాకూడదని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ లావణ్య గ్రామపంచాయతీ కార్యదర్శులు నాగమణి, రవిశంకర్, ఉపేందర్, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా.

కులం, మతం, ఆదాయంతో సంబంధం లేకుండా అందరికీ ఆర్థిక భరోసా.

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రతి కుటుంబానికి ఎంతో అండగా నిలుస్తుంది

కూసుమంచి ఎంపీడీవో జస్వంత్ కుమార్

ధర్మ తండా గ్రామ సర్పంచ్ జర్పుల. కిరణమై



పాలేరు ఆర్.సీ నవంబర్20 ప్రజా జ్యోతి కూసుమంచి మండల పరిధిలోని ధర్మ తండ గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ కుటుంబ బీమా ప్రారంభోత్సవ కార్యక్రమంలోకూసుమంచి మండల ఎంపీడీవో జస్వంత్ కుమార్ గ్రామ సర్పంచ్ జర్పుల కిరణమై పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ జర్పుల కిరణమై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రి రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు.కులం, మతం, ఆదాయంతో సంబంధం లేకుండా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ప్రభుత్వ ప్రజా సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. అనుకోని ప్రమాదాలు, కుటుంబ సభ్యుల మరణం వంటి విషాద సంఘటనలు జరిగినప్పుడు ఆ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ పథకం ఎంతో భరోసానిస్తుందని, కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భాల్లో ఆ కుటుంబ భవిష్యత్తుకు ఆర్థిక రక్షణ కల్పించడంలో కీలకంగా నిలుస్తుందని వివరించారు.నవంబర్ 19, 2026 నుంచి నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నమోదు కోసం ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు, మొబైల్ నంబర్ తదితర అవసరమైన వివరాలను సిద్ధం చేసుకుని సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ప్రతి కుటుంబానికి భద్రత, ప్రతి పౌరుడికి భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.ప్రతి కుటుంబానికి భద్రత.. ప్రతి పౌరుడికి భరోసా. ఇదే ప్రజా ప్రభుత్వ సంకల్పం ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడిత్య. నాగేశ్వరరావు పాలకమండలి సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు జ్యోతి, ఉపేందర్ ,వెంకటేశ్వర్లు, రాజేష్, అంగనవాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ అమెరికాకు

హైదరాబాద్‌లో 8.28 కోట్ల అద్దె

హైదనాబాద్ : హైదరాబాద్ మహానగరం మరోసారి తన సత్తా చాటింది. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు గమ్యస్థానంగా మారింది. ప్రపంచ బ్యాంకింగ్ దిగ్గజం బ్యాంక్ ఆఫ్ అమెరికా తమ భారత అనుబంధ సంస్థ బీఏ కంటిన్యూమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా హైదరాబాద్ మాదాపూర్‌లోని మైండ్ స్పేస్ సైబరాబాద్లో ఏకంగా 10,10,467 చదరపు అడుగులు 1 మిలియన్ స్క్వేర్ ఫీట్ కంటే ఎక్కువ) ఆఫీసు స్థలాన్ని లీజుకు తీసుకుంది. కె.రహేజా ఐటీ పార్క్ (మైండ్ స్పేస్ బిజినెస్ పార్క్) ఖీఇఎ)కు చెందిన బిల్డింగ్ నంబర్-1 గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 11 అంతస్తులు అంటే మొత్తం 12 ఫ్లోర్లను 12 సంవత్సరాల కాలానికి లీజుకు తీసుకుంది. ఈ ఒప్పందం విలువ అద్దె రూపంలోనే సుమారు రూ.1450 కోట్ల నుంచి రూ.1500 కోట్ల వరకు ఉంటుందని ప్రాప్ స్టాక్ వెల్లడించింది. ఈ ఏడాది దేశంలో నమోదైన అతిపెద్ద ఆఫీస్ స్పేస్ లీజు ఒప్పందాల్లో ఒకటిగా నిలిచిన ఈ మెగా డీల్ పూర్తి వివరాలు తెలుసుకుందాం.రియల్ ఎస్టేట్ డేటా అనలిటిక్స్ సంస్థ ప్రాప్ స్టాక్ సెకరించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల ప్రకారం మాదాపూర్ మైండ్ స్పేస్ సైబరాబాద్ బిల్డింగ్ నంబర్ 1లోని గ్రౌండ్ ప్లస్ 11 అంతస్తులలో మొత్తం 10,10,467 చదరపు అడుగుల ఛార్జబుల్ ఏరియా లీజుకు తీసుకున్నారు.ప్రతి చదరపు అడుగుకు నెలకు రూ.82 చొప్పున, ప్రారంభ నెలవారీ అద్దె రూ.8.28 కోట్లుగా, ఏడాదికి రూ.99.42 కోట్లుగా నిర్ణయించారు.

ఈ లీజు కోసం బ్యాంక్ ఆఫ్ అమెరికా ఇప్పటికే రూ.49.72 కోట్లను సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించింది. ఒప్పందం ప్రకారం ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి 15 శాతం చొప్పున అద్దె పెంచనున్నారు. దీని ప్రకారం 12 ఏళ్లలో మొత్తం అద్దె రూ.1,450 నుంచి రూ.1500 కోట్లుగా ఉండనుంది.ఈ లీజు ఒప్పందం సెప్టెంబర్ 7, 2026 నుంచి అధికారికంగా ప్రారంభం కాగా, రెంట్ ఫ్రీ పీరియడ్ తర్వాత జనవరి 2027 నుంచి నెలవారీ అద్దె చెల్లింపులు మొదలవుతాయి. భవిష్యత్తులో దశలవారీగా మరో 5 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని కూడా తీసుకునే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.2026లో దేశంలోని టాప్ ఆఫీస్ స్పేస్ లీజింగ్ ఒప్పందాల్లో హైదరాబాద్ అగ్రభాగన నిలుస్తోంది. ఇటీవల ఐటీ దిగ్గజం యాక్సెంచర్ హైదరాబాద్ హైటెక్ సిటీలో తమ జీసీసీ కోసం 10.17 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్థలం లీజుకు తీసుకుంది. ఇప్పుడు బ్యాంక్ ఆఫ్ అమెరికా కుదుర్చుకున్న 10.10 లక్షల చదరపు అడుగుల ఒప్పందం హైదరాబాద్ వాణిజ్య రియల్ ఎస్టేట్ చరిత్రలోనే రెండో అతిపెద్ద డీల్‌గా నిలిచింది. నైట్ ఫ్రాంక్ గణాంకాల ప్రకారం, 2026 తొలి 9 నెలల్లో హైదరాబాద్‌లో 13.1 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ లీజింగ్ జరగగా అందులో 47 శాతం వాటా కేవలం జీసీసీలదే కావడం విశేషం.

మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్ ఇళ్లపై

ఈడీ మెరుపు దాడులు.. అరెస్ట్ చేసే అవకాశం

ఖానాపూర్, హైదరాబాద్‌లలో ఉదయం నుంచే ముమ్మరంగా సాగుతున్న తనిఖీలు

రూ.40.96 కోట్ల విలువైన సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు

ఖానాపూర్ నివాసం వద్ద రేఖను అరెస్ట్ చేసే అవకాశం

నిర్మల్ : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్‌కు సంబంధించి కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ ఉదయం ఖానాపూర్‌తో పాటు హైదరాబాద్‌లోని ఆమె నివాసాల్లో ఈడీ అధికారులు ఏకకాలంలో ముమ్మర సోదాలు చేపట్టారు. ఖానాపూర్ మండలం సత్తెనపల్లి వద్ద రేఖానాయక్‌కు చెందిన ఏఆర్ఎస్ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లుకు ప్రభుత్వం మిల్లింగ్ నిమిత్తం ధాన్యాన్ని కేటాయించింది. అయితే, 2022-23, 2023-24, 2024-25 రబీ సీజన్లకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన ధాన్యంలో పెద్ద మొత్తంలో బియ్యాన్ని తిరిగి ప్రభుత్వానికి అప్పగించకుండా పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు వచ్చాయి. దీని విలువ మార్కెట్‌లో సుమారు రూ.40.96 కోట్లు ఉంటుందని పౌరసరఫరాల శాఖ గుర్తించింది. గత ఆగస్టు నెలలో విజిలెన్స్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో భారీగా ధాన్యం నిల్వలు మాయమైనట్లు తేలింది.

జల దోపిడీని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

నల్లగొండ : పల్నాడు వాటర్ గ్రిడ్ పేరుతో నాగార్జునసాగర్ విజయపురి వద్ద, పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న జలాల తరలింపు వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విమర్శించారు. ఈ అంశంపై ఆయన నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.. తాగునీటి అవసరాల పేరుతో జలదోపిడీకి తెరలేపుతూ రహస్యంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. గత ఎనిమిది నెలలుగా ఈ పనులు జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడం, విషయం తెలిసిన తర్వాత కూడా కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు నిద్రమత్తులో ఉన్నట్లు వ్యవహరిస్తున్నారని, ఈ జలదోపిడీకి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కృష్ణా నదీ జలాల విషయంలో విభజన చట్టాన్ని అమలు చేసి తెలంగాణకు రావాల్సిన నీటి వాటాను తేల్చాలని కోరారు.